
Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com
సంపుటి :2 సంచిక: 16 హైదరాబాద్ 06 ఆదివారం అక్టోబర్ 2024 పేజీలు: 8 రూ.3/-






## పేదల కోసం చర్చించడానికి
# సిద్ధంగా ఉన్నాం

- మూసీ బాధితులకు పూర్తి అండ
- వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం
- రాజకీయ పబ్బం గడుపుకునే వారిని నమ్మొద్దు
- రెండులక్షలపైన ఉన్న రుణాలు చెల్లిస్తే..2 లక్షలు చెల్లిస్తాం
- కాకా జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి

2లో.

**హైదరాబాద్,అక్టోబర్6( తెలంగాణ వీణ):**

మూసి నిర్వాసితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాధలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. అలాగే రైతు రుణామఫీ కాని వారు కలెక్టరేట్లోఓ దరఖాస్తు చేయాలన్నారు. రెండు లక్షలపైగా ఉన్న రుణాల్లో పై మొత్తం చెల్లిస్తే ప్రబుత్వం 2లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఇంత కచ్చితంగా చెబుతున్నా బిఆర్ఎస్, బిజెపిలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రైతులు వారిని నమ్ముకుంటే నట్టేట ముంచుతారని గుర్తుంచుకోవాలన్నారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు.

## మహారాష్ట్ర పర్యటనలో
# ప్రధాని మోడీ

### మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ముంబై,అక్టోబర్5( తెలంగాణ వీణ):**



ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్మవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహరాజ్, సంత్ రామారావ్ మహరాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రోజు ఉదయం నాదేండ్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని హెలికాప్టర్ ద్వారా వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ మందిరాన్ని చేరుకున్నారు. తదుపరి ఆయన థానే, పూణెల్లో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులు కూడా ప్రారంభిస్తారు. అనంతరం, 18వ విడత పీఎమ్ - కిసాన్ సమ్మాన్ నిధులను స్థానిక రైతులకు పంపిణీ చేయనున్నారు.

## ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేయాలి.. ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచన



ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఇరు దేశాలు పరస్పరం మిస్సైళ్లు, బాంబుల వర్షం కురిపించుకుంటున్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు అలముకున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. నార్త్ కరోలినాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విధంగా వ్యాఖ్యా నించారు. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందనే అంశంపై ఇటీవలే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ఓ విలేకరి ప్రశ్నించగా.. ఆయన స్పందించలేదు. ఈ క్రమంలో బైడెన్ వైఖరిని ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతీకార దాడులను ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలతో మొదలు పెట్టాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తానికి అణ్వాయుధాలతోనే పెను ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



## పరువు నష్టం దావా వేసి కోర్టుకు
# ఈడుస్తాం
## రేవంత్ సహా మంత్రులను వదిలేది లేదు

- రైతులను మోసం చేసి ఆగం పట్టించారు
- మూసీ బాధితులకు నిద్రలేకుండా చేశారు
- కందుకు రైతు ధర్నాలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**రంగారెడ్డి,అక్టోబర్5( తెలంగాణ వీణ):**

దిక్కుమాలిన మాటలు,రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనుప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేదు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు.

మిగతా 2లో



## నాగార్జునపై క్రిమినల్ కేసు నమోదు..
### రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలు

సినీ నటుడు నాగార్జునపై రేవంత్ రెడ్డి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు దిగింది. సమంత- నాగచైతన్య విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చర్యలు తీసుకుంటామని నాగార్జున హెచ్చరించిన మరుసటి రోజే ఆయనపై కేసు నమోదు చేశారు. తమ్మిడికుంట కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ కట్టారని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో నాగార్జునపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. జనంకోసం అనే సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్కినేని నాగార్జునపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష గట్టినట్లుగా అనిపిస్తుంది. ముందుగా ఎన్ కన్వెన్షన్ సెంటర్ విషయంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా కూల్చివేసింది.



# ముగిసిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు
## దాదాపు 61 శాతం పోలింగ్ నమోదు- 90 స్థానాల్లో 1,031 మంది పోటీ

**చండీగఢ్,అక్టోబర్5( తెలంగాణ వీణ):**

హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయం ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాల్లో 1,031 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. శనివారం ఉదయం 7 గంటలకు ఓటింగ్ పక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల నాటికి దాదాపు 61 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. ఈ నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 68 శాతం ఓటింగ్ నమోదైంది. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే.. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జాట్లు, ఎస్సీల మద్దతుతో కాంగ్రెస్‌లో జోష్ నెలకొంది. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా నేతృత్వంలోని హస్తం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్ డబుల్ పతకాలు సాధించిన స్టార్ షూటర్ మను బాకర్, హరియాణా ముఖ్యమంత్రి, భాజపా అభ్యర్థి నాయబ్ సింగ్ సైనీ, కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, కృషణ్ పాల్ గుర్జార్, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, మాజీ రెజ్లర్, కాంగ్రెస్ అభ్యర్థి వినేశ్ ఫొగాట్, మాజీ ఉప ముఖ్యమంత్రి దుశ్యంత్ చౌటాలా, భారత సంపన్న మహిళ, స్వతంత్ర అభ్యర్థి సావిత్రి జిందాల్ తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కంపుకొడుతున్న మూసీ రాజకీయాలు !

తెలంగాణలో మూసీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మురికి కంపు కొట్టిస్తున్నాయి. చివరకు జుగుపస కలిగిస్తున్నాయి. పరస్పర విమర్శలు, బజార్ భాష వాడడం గతంలో ఎప్పుడూ లేనంతగా వినిపిస్తోంది. రాజకీయనాయకులు దిగజారి పోయారు. ముఖ్యంగా కొండా సురేఖ వ్యాఖ్యలతో చిత్రపరిశ్రమ ఎన్నడూ లేనంతంగా ఆక్రందన చెందింది. అలాగే కెటిఆర్‌పై సురేఖ చేసిన వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు గమనిస్తే రాజకీయాలు ఎంతగా దిగజారి పోయాయో అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే మూసీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేపట్టిన పనులు విపక్షాలకు అస్త్రంగా మారింది. మూస ఈప్రాజెక్టును విపక్ష బిజెపి, బిఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం కూడా మిగతా ప్రాధాన్యాలను వదిలేసి కేవలం మూసీ, హైడ్రాలనే ప్రధానంగా ఎంచుకున్నది. నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం, ధరలపై చర్యలు తీసుకోవడం, మంచినీటి సమస్యను తీర్చం వంటి అనేకానేక సమస్యలు వేధిస్తున్నా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ మంత్రులు కూడా తలాతోక లేకుండా మాట్లాడేస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ప్రాజెక్టుపై ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. బాధితులకు అండగా బిఆర్ఎస్, బిజెపి నేతలు నిలిచారు. వారికి మద్దతుగా పోరాడుతున్నారు. బాధితులు కూడా మూసీని వదిలి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. దాదాపు రెండున్నర దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలకు గురవుతూనే ఉంది. ఈ ప్రాజెక్టును చేపట్టడం ఆహ్వానించదగ్గ పరిణమామే. కానీ ప్రజలకు ఆమోదయోగ్యంగా ప్రణాళిక ఉండాలి. ఈ క్రమంలో అధికార, విపక్షాల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. విమర్వలు హద్దులు దాటుతున్నాయి. ఈ సమస్య తీవ్రం కాకముందే తాత్కాలికంగా మూసీ ప్రాజెక్టును పక్కన పెట్టి చర్చించాలని పలువురు మేధావులు సైతం సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో నాటి కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అప్పులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు బాగా బయటకు వచ్చాయి. వీటిపైనే దృష్టి పటెట్ఇ ఉంటే బాగుండేది. ఈ రెండు విషయాలు ప్రభుత్వ ప్రాధాన్యం నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కేవలం ఇప్పుడంతా మూసీ ప్రాజెక్ట్‌పై రాజకీయం నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే సీఎం రేవంతే ప్రతిపక్ష బీఆర్ఎస్,బిజెపిలకు ఆయుధాలు అందిస్తున్నారని అన్నారు. మూసీతో విపక్షాలు గట్టిగానే వినిపిస్తున్నాయి. సిఎం రేవంత్ కూడా ఏమాత్రం దూకుడు తగ్గించుకోవడానికి సిద్దంగా లేరు. హైదరాబాద్‌లో హడలెత్తిస్తున్న హైడ్రా, మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై బుల్డోజర్ల వంటి కార్యక్రమాలపై ఇప్పుడు సమీక్షించు కోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పుడైనా ప్రజామోదంగానే ఉండాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేతలు అందుకు కారకులైన మాజీ సీఎం కేసీఆర్‌ను, బిఆర్ఎస్ నేతలను ఇరికిస్తారని ప్రచారం జరిగింది. అయితే అలాంటిదేఈ లేదని తేలపోయింది. ప్రభుత్వ ఆర్థిక వనరులు, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిఎం రేవంత రెడ్డి మాట్లాడుతున్నారు. ఇకపోతే కాంగ్రెస్ రుణమాఫీ కూడా ఎదురుదిరుగుతోంది. కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ చేసిందని ప్రభుత్వం అంటోంది. అయితే జరగలేదని విపక్షం అంటోంది. ఈ వజషయంలో విపక్షబీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ఆయుధం సమకూర్చిన్లటైంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బడిముబ్బడిగా హామీలిచ్చిందని వాటిని అమలు చేయడం లేదని బిజెపి, బిఆర్ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అటు హైడ్రా, మూసీ, ఇటు రైతు రుణమాఫీ తదితర పనులతో కొంత ప్రజా వ్యతిరేకత మొదలైందని చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ ఇచ్చిందని , కానీ రేవంత్ విషయంలో అది జరగడం లేదని అంటున్నారు. మంత్రులు ఎవరికి వారే ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పిదాలు బీఆర్ఎస్‌కు అందివచ్చిన అవకాశంలా మారాయి. తమది నిర్మాణాత్మక ప్రభుత్వం అయితే కాంగ్రెస్‌ది కూల్చివేతల ప్రభుత్వం అంటూ కెటిఆర్ విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల వరకు ఊపుమీదున్న బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా ఎదగలేకపోతోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో కేసులు వెన్నాడుతున్నాయి. మరోవైపు మూసీ కూల్చివేతలు, సర్వే నిర్వాసితుల్లో దడ పుట్టిస్తున్నది. తహసీల్దార్ల బృందం మూసీ పరీవాహక ప్రాంతాల్లో సంచరిస్తూ నిర్వాసి తులను ఒప్పించే యత్నం చేస్తున్నది. ఆ బృందాలను చూస్తేనే అక్కడి జనం వణికిపోతున్నారు. విడదసీ.. తరలించు అన్నట్టుగా ఒక్కో బృందం కొన్ని కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని వారిని ఖాళీ చేయించే చర్యలకు పాల్పడుతున్నది. తమంతట తాము ఖాళీ చేస్తే రూ.25 వేల పారితోషకం ఇస్తామంటూ ఆశ చూపిస్తున్నారు. కానీ చాలామంది తమ గూడును వదలడానికి అంగీకరించడంలేదు. కొంతమంది పెద్ద దిక్కులేని వాళ్లు భయంగానే అంగీకరించినట్టు చెప్తున్నారు. చాలామంది డబ్బులు పెట్టి జాగాలు కొనుక్కొని ఇండ్లు కట్టుకున్నారు. మూసీ బాధితులు మొత్తంగా రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నది. విపక్షాలు తోడు కావడంతో ఇప్పుడు పరిస్థితి చేజారి పోయే ప్రమాదం ఏర్పడింది.మూసీ సుందరీకరణను ఎవ్వరూ తప్పు పట్టడం లేదు. హైదరాబాద్ అభివృద్ధికి మూసీ సుందరీకరణ కూడా తోడవ్వాలి. అయితే అది విమర్శలకు దారితీయకుండా ప్రశంతంగా సాగితే అందరికీ మంచిది. అలాగే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కూడా ముమ్మరంగా సాగాలి. దెబ్బతిన్న రోడ్లు బాగు చేయడంలో ముందుకు రావడం లేదు. ఈ విషయంలో తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# కాశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ

## నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికే మెజార్టీ

**న్యూఢిల్లీ,అక్టోబర్5( తెలంగాణ వీణ):** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ లేదా కూటమికి మెజారిటీ రాదని, అయితే జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశాలున్నాయని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. జమ్మూకశ్మీర్‌లో అధికారానికి 46 సీట్లు గెలుచుకోవాల్సి ఉండగా, ఏ రాజకీయ పార్టీ మెజారిటీ మార్క్‌ను చేరుకోలేదని 'పీపుల్స్ పల్స్' అంచనా వేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ 33 నుంచి 35 సీట్లు గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలవనుందని, బీజేపీకి 23 నుంచి 27 సీట్లతో రెండో పెద్ద పార్టీగా అవతరించనుందని పేర్కొంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 13-15 సీట్లు, పీడీపీ 7-11 సీట్లు, ఇతరులు 4-5 సీట్లు గెలుచుకుంటారని అంచనా వేసింది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు వచ్చేశాయ్.. పదేళ్ల తరువాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ విజయ సాధిస్తుందనే అంచనాలను ప్రకటించేశాయ్.. ప్రజలు ఏ పార్టీకి జై కొట్టారు.. ఏ పార్టీ అత్యధిక సీట్లు సాధించనుంది.. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.. వంటి పూర్తి వివరాలను ఎగ్జిట్ పోల్ రిజల్ట్స్ రిపోర్ట్‌లో పీపుల్స్ పల్స్ సర్వే ప్రకటించేసింది. ఈ సంస్థ జమ్మూ కశ్మీర్, హర్యానాలో సర్వే నిర్వహించింది. హర్యానాలో కాంగ్రెస్‌దే గెలుపు అని అంచనా వేసింది. అలాగే జమ్మూ కశ్మీర్‌లోనూ నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమిదే హవా అని తేల్చింది. జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర హోదా తొలగింపు తరువాత తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఈ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. మూడు విడతలలో ముగిసిన ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి. పీపుల్స్ పల్స్ సర్వే అంచనాల ప్రకారం.. జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో ఏ పార్టీ కూడా సొంతంగా మ్యాజిక్ ఫిగర్ 46 స్థానాలు పొందే అవకాశాలు లేవు. అయితే కలిసి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పార్టీలకు వచ్చే సీట్లతో ఆ కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమి 46-50 స్థానాలు, బీజేపీ 23-27 స్థానాలు, జేకేపీడీపీ 7-11 స్థానాలు, ఏఐపీ 0-1, ఇతరులు 4-5 స్థానాలు గెలిచే అవకాశాలున్నట్లు సర్వేలో తేలింది. జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమిలో జేకేఎన్ఎస్ 33-35, కాంగ్రెస్ 13-15 స్థానాలు గెలవవచ్చు అని అభిప్రాయపడింది. జేకేఎన్సీ 29 శాతం, కాంగ్రెస్ 14 శాతం, బీజేపీ 24 శాతం, జేకేపీడీపీ 16 శాతం, ఏఐపీ 5 శాతం, ఇతరులు 12 శాతం ఓట్లు పొందవచ్చని సర్వేలో తేలింది. కలిసి పోటీ చేసిన జేకేఎన్సీ-కాంగ్రెస్ కూటమికి 43 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ మార్జిన్ ఉండే అవకాశాలున్నాయి.జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఎవరికి ప్రాధాన్యతిస్తారని సర్వేలో కోరగా జేకేఎన్సీ నేత, మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు సుమారు 28 శాతం మంది మద్దతిచ్చారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందనే అభిప్రాయాన్ని ఓటర్లు వెలిబుచ్చారు. ఒమర్ అబ్దుల్లా తండ్రి, రాష్ట్ర సీనియర్ నేత, మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాకు సుమారు 2 శాతం మందే మద్దతిచ్చారు. జేకేపీడీపీ అధినేత, మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి, ఏఐపీ అధినేత లోక్‌సభ సభ్యులు రషీద్‌కు చెరో 8 శాతం మద్దతు సర్వేలో కనిపించింది. కాంగ్రెస్-జేకేఎన్సీ మధ్య పొత్తు ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేసింది. దాదాపు 46 శాతం మంది కాంగ్రెస్-జేకేఎన్సి కూటమి తమ ప్రయోజనాలకు ఉత్తమంగా ఉపయోగపడుతుందని విశ్వసించారు. జమ్మూకాశ్మీర్‌లో జేకేఎన్సీ పార్టీకి 30-35 సీట్లు వస్తాయి. కాంగ్రెస్ పార్టీకి 15 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఇక పీడీపీకి కాంగ్రెస్ కన్నా ఎక్కువ శాతం ఓట్లు వచ్చి.. సీట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంటుందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. త ఎన్నికల్లో పీడీపీ-బీజేపీ కలిసి జమ్మూ కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసింది బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. ఆర్టికల్ 370 ఎత్తివేయడంపై కశ్మీర్ వాసులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. దీనికి తోడు నిరుద్యోగ సమస్య, మౌలిక వసతుల లేమి, అధిక ధరలు, రాష్ట్ర హోదా లేకుండా న్యాయం జరగదని అక్కడి ప్రజలు విశ్వసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌కు అనేక హామీలు ఇచ్చింది. రాష్ట్ర హోదా కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ, ఆ హామీని ఆలస్యం చేసింది. దీంతో బీజేపీపై అక్కడి ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు.దైనిక్ భాస్కర్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, బీజేపీ 20 నుంచి 25 సీట్లు, కాంగ్రెస్-ఎన్‌సీ కూటమి 35 నుంచి 40 సీట్లు, పీడీపీ 4 నుంచి 7 సీట్లు, ఇతరులు 12 నుంచి 16 సీట్లు గెలుచుకుంటారు. కాగా, జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల అనంతరం బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా శనివారంనాడు స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లో తమకు వచ్చే ఓట్లు బీజేపీకి వ్యతిరేకంగా వచ్చే ఓట్లని చెప్పారు. ముస్లింలను పెట్టిన కష్టాలు, దుకాణాలు, ఇళ్లు, మసీదులు, పాఠశాలలపై బుల్డోజర్ చర్యలకు పాల్పడిన బీజేపీతో చేతులు కలుపుతామని అనుకుంటున్నారా? అని ఫరూక్ అబ్దుల్లా ప్రశ్నించారు. బీజేపీకి జమ్మూకశ్మీర్ ప్రజలు ఓటు వేశారని తాను అనుకోవడం లేదన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని బీజేపీ అనుకుంటే వాళు ఊహా ప్రపంచడంలో విహరిస్తున్నట్టేనని అన్నారు.

# పరువు నష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తాం

మొదటిపేజీ తరువాయి

సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు. ఇకపోతే మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు.. కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు?? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ఎ÷-లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పింద్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పింద్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు.

# పేదల కోసం చర్చించడానికి సిద్దంగా ఉన్నాం

మొదటిపేజీ తరువాయి

మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు. హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఅర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితులకు పంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం. ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**తెలంగాణ వీణ/ యాదగిరి గుట్ట:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు మరియు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ బతుకమ్మ సంబరాలలో కళాశాల విద్యార్థులు మరియు మహిళా అధ్యాపకులు పాల్గొని బతుకమ్మ పాటలకు డ్యాన్సులు చేస్తూ బతుకమ్మ ఆడారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మేడం మంజుల మేడం మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనం గురించి పూలనే దేవతగా పూజించే మన తెలంగాణ సంప్రదాయం గొప్పదని మరియు బతుకమ్మ ఆవిర్భావం గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి పి రాంబాబు మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు





## జై జై నరసింహ అంటు గిరి ప్రదక్షిణ

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**




లోక కళ్యాణార్థం శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం భావానంద విశ్వనాథ గురుదేవుల అనుగ్రహంతో గ్రామ గ్రామానికి భగవత్సేవా సమాజం వివిధ శాఖలు స్థాపిస్తూ ఏకాదశి నగర సంకీర్తనతో విస్తృతంగా హరే రామ నామ ప్రచారం చేస్తూ వంద కోట్ల జప సంఖ్యను పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించు కొని యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని యాదగిరిగుట్ట దేవస్థానంలో శనివారం రోజు అద్భుతంగా హరే రామ నామంతో గిరి ప్రదక్షిణం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాండురంగాశ్రమము నిర్వా హకులు మరియు భగవత్సేవాసమాజం వివిధ శాఖలు జగదేవపూర్ యాదగిరిగుట్ట ధాలాపూర్ రఘునాథపూర్ సాదు వెల్లి గొల్లపల్లి దౌలాపూర్ తిమ్మాపూర్ మీరుదొడ్డి నరసన్నపేట వాసాలమర్రి బేగంపేట మొదలగు శాఖల సభ్యులందరూ పాల్గొని అద్భుతంగా నామ గానాలతో హరే రామ నామం చేస్తూ స్వామివారి గిరిప్రదక్షిణం చేసి ప్రత్యేక దర్శనంలో స్వామి దర్శనం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో దంపతులు మరియు చైర్మన్ పాల్గొన్నారు



## పలు దుర్గామాత మండపాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

రాజపేట మండల కేంద్రంలోని రాక్స్ యూత్ వారు నెలకొల్పిన దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.రేణికుంట గ్రామంలో దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామంలో దుర్గామాత ఆలయ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు..





## రాజేంద్రప్రసాద్ కుమార్తె మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

సినిమా నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె మృతి చెందడంతో,ఆమె పార్తీవ దేహానికి నివాళ్ళర్పించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణారావు,స్థానిక కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు,



## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి..**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ లో , ముప్పై అయిదు లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు పూర్తయిన, నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మించిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, శంకర్ గౌడ్, వాలి నాగేశ్వరరావు, మహేష్, రాజుగౌడ్, పద్మయ్య, ఆనంతయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## రాజేంద్రప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన గాంధీ

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

తెలుగు చలనచిత్ర ప్రముఖ సినీనటుడు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి మృతి చెందడంతో,కే పి హెచ్ బీ లోని వారి నివాసానికి వెళ్లి గాయత్రి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి ,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



## పారిశుధ్య సిబ్బందికి చెత్త తరలింపు రిక్షాలు, పుష్ కార్ట్స్ పంపిణీ...

### కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో పారిశుధ్య సిబందికి చెత్త తరలించు రిక్షాలు , 8 పుష్ కార్ట్స్ కార్పొరేటర్ వై.ప్రేమ కుమార్ చేతులమీదగా పంపిణి చేశారు. డివిజన్ లోని 4 పారిశుధ్య ఫీల్డ్ అధికారులకు కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్యంలో ఆదర్శ డివిజన్ గా మార్చుటకు అనేక కార్యక్రమలు నిర్వహించుట జరుగుచున్నాదని, అందులో భాగంగా బహిరంగా చెత్త వేయు ప్రాంతంలో రంగోలి వేయుట, ఆ ప్రాంతంలో స్వచ్ఛ ఆటో టిప్పర్ కు ఇంటిలోని చెత్త వేయని వారిని గుర్తించి వారిని ఆటోకు అనుసంధానం చేయుట, అవగాహనా కార్యక్రమం.రాలీ, మానవహారం కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.. డివిజన్ లోని ప్రజలను ప్రతీ ఇంటిలోని చెత్త ను విధిగా ఆటో కు మాత్రమే అ%శీ%దివ్వాలని స్వచ్ఛ ఆటో టిప్పర్ వారికీ రూ. 100 ప్రతీ నెల ఇవ్వాలని తెలిపినారు. బహిరంగ ప్రదేశాలలో వేయరాదని భయంకర వ్యాదు లకు గురి కావద్దని అందుకు ఆసుపత్రులకు డబ్బులు వృధా చేయరాదని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులు విధులలో నిర్లక్ష్యం వహించరాదనీ వర్షాలు అధికంగా వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని మురికి వాడలలో ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరిన్నారు, సర్కిల్ లో వారంతపు కూరగాయల నార్కెట్స్ 22 ఉన్నాయని అట్టి మార్జెట్ వెస్ట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 15 మంది కార్మికుల చే రాత్రి 10-5 గం. ల లోపు శుభ్ర పరుచుట జరుగుచున్నాడని తెలిపినారు. ప్రస్తుతం పరుశుధ్యం చక్కగా ఉందని ఇంకా మెరుగు పరచడానికి అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అందుకు అదనపు సిబ్బంది అవసరం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం, రాము, రామకృష్ణ, రత్నభూషన్,చింత శ్రీనివాస్ ,శానిటరీ సూపర్ వైజర్, రాములు, బుడంపల్లి శ్రీనివాస్,పద్మ శేఖరయ్య ఎస్ ఎఫ్ ఏ ఎస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## మలబార్ గోల్డ్ షాప్ ప్రారంభోత్సవం

**తెలంగాణా వీణా హైదారాబాద్**

బోడు ప్పల్ పరిధిలోని పిర్జది గూడ లో మలబార్ గోల్డ్,డైమండ్స్ షాప్ ను సంస్థ చైర్మన్ ఎం.పీ.అహ్మద్ ప్రారంభించారు. పిర్యదీగూడ మేయర్ అమర్ సింగ్.డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్.మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి.కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి.శ్రీధర్ రెడ్డి.లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం శాలువా తో సన్మానించారు.



## ప్రజలకు అందుబాటులో లిక్కిస్ ఐస్ క్రీమ్స్

**తెలంగాణా వీణా హైదారాబాద్**

బొడు ప్పల్ లో లిక్కిస్ ఐస్ క్రీమ్స్ షాప్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు.షాపు యజమాని సాయికిరణ్ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.28రకాల ఐస్ క్రీం లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయనీ, స్పానిష్,బుబేరి ఫ్రూట్స్ అండ్ నట్స్ రోస్టర్ జీడి పప్పు లాంటి వివిధ రకాల ఐస్ క్రీమ్స్ రుచికరంగా ఉన్నాయని చెప్పారు.బెంగుళూర్ లో ఎంతో ఫెమస్ అయిన లిక్కీస్ ఐస్ క్రీమ్స్ హైదారాబాద్ కు రావడం మూడవ సారని,కేవలం పది రూపాయల నుండి రెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.



# అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు..

## అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మహాగౌరయోత్ అసోసియేషన్ సభ్యులు





**తెలంగాణవీణ,**

కాప్రా బీ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ లోని నాగార్జున కాలనీ ఫస్ట్ లైన్ లో మహాగౌరి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారికి మూడవరోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భవాని మాల వేసుకున్న వారితో పాటు, సుమారు వందలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహా గౌరి యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ రేవంత్ రెడ్డి, సిహెచ్ మాదేష్, ఎం జస్వంత్, జి విక్రమ్, ఎం కార్తీక్, ఎస్ సాయికిరణ్, వి అంజన్, వి సాయి, కే సాయి, టి ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, కె సంతోష్, ఎస్ మల్లారెడ్డి, ఎస్ నరసింహారెడ్డి, బి శ్రీనివాస్, కే రామ్మూర్తి చారి, ఎం బాబు నాగ శ్రీనివాస్, డి శశి వత్సల్, రాందాస్, శంకర్ రెడ్డి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తన కుమార్తె వివాహానికి ఆహ్వాన పత్రిక ...

## మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

ఈ నెల 27 వ తారీఖున తన ఏకైక కూతురు మర్రి శ్రేయా రెడ్డి , ఆదిత్య రెడ్డి ల వివాహానికి హాజరై వదు వరులను ఆశీర్వదించాలని కోరుతూ మాజీ మంత్రి వర్యులు కేటిఆర్, శ్రీ హరీష్ రావు కు వివాహ ఆహ్వాన పత్రికను మాజీ మంత్రివర్యులు మల్లారెడ్డి తో కలిసి అందజేసిన మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి






# హైదరాబాద్ డైట్ కళాశాలను పునరుద్ధరించాలని డైరెక్టర్ కు వినతి.

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి,..**

నేరెడ్ మెట్ లోని హైదరాబాద్ జిల్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ (డైట్) కళాశాలను పునరుద్ధరించాలని కళాశాల అధ్యాపకులు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి కి వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. డైట్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డైట్ కళాశాలలో ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు మీడియంలో జిల్లాస్థాయి లో ఉపాధ్యాయులు విద్యా సిబ్బందికి అవసరమైన శిక్షణ , సహాయాన్ని అందించే కీలకమైన సంస్థ డైట్ కళాశాలని తెలిపారు.డిప్లమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంలో మొత్తం 300 సీట్లు ఉండగా మొదటి సంవత్సరంలో 150 సీట్లు ఉన్నాయి. ఉర్దూ మీడియంలో 50 సీట్లు ఇంగ్లీష్ మీడియంలో 50 తెలుగు మీడియంలో 50 సీట్లు ఉన్నాయి.ప్రధానంగా 50 శాతం పాత నగరం నుండి ముస్లిం మైనార్టీ విద్యార్థులను , 30% ఎస్సీ మరియు ఎస్టీ వర్గాల నుండి ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా 2024- 25 విద్యా సంవత్సరానికి నేరెడ్ మెట్ లోని హైదరాబాద్ డైట్ లో మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరిగేలా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి డైట్ కళాశాలలో వెబ్ కౌన్సిలింగ్ అనుమతులు ఇచ్చి పునరుద్ధరించాలని కోరారు. తెలంగాణలోని ఇతర డైట్ లతోపాటు 2024-25 సంవత్సరానికి వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా డైట్ హైదరాబాదులో సీట్ల కేటాయింపు నిర్వహించి, బొల్లారంలోని కొత్త భవనంలో శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని,నేరెడ్ మెట్ లోని హైదరాబాదు డైట్ కళాశాలను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు జహీరుద్దీన్, సెక్రటరీ కస్తూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలి ...

## పేయిడ్ ఛార్జీల వసూళ్లు అక్రమం...

## ఎల్ అండ్ టి సంస్థ ఎండీ కు యువజన సంఘాల వినతి...

**తెలంగాణవీణ, కాప్రా**




మెట్రో రైల్ ప్రయాణికుల నుండి పార్కింగ్ చార్జీలు వసూళ్లు చేయడం అక్రమమని ఎల్ అండ్ టి సంస్థ తక్షణమే ఉపసంహరించుకోవాలని,మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కొనసాగించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,పీవైఎల్ రాష్ట్ర నేత బి.కృష్ణ,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. అక్టోబర్ 6వ తేదీ నుండి ఎల్ అండ్ టి సంస్థ పార్కింగ్ స్థలంలో సౌకర్యాలు కల్పించకుండా పేయిడ్ ఛార్జీల వసూళ్లకు వ్యతిరేకంగా యువజన సంఘాలు, మెట్రో ప్రయాణికులు సంయుక్తంగా నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఎల్ అండ్ టి సంస్థదే అని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.చిన్నపాటి వర్షానికే నాగోల్ మెట్రో పార్కింగ్ స్థలంలో చిత్తడిగా మారిందని, అదేవిధంగా ప్రయాణికుల వాహనాలకు ఎటువంటి రక్షణ లేదని, మౌలిక సదుపాయాలు లేవని వారు విమర్శించారు. దీనిపై ఎల్ అండ్ టి సంస్థ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఎల్ అండ్ టీ సంస్థ పరిధిలోగల అనుబంధ సంస్థ అయిన ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ ద్వారా మెట్రో రైల్ సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు చూస్తున్నదని వారు అన్నారు. అయితే మెట్రో సంస్థ ఎల్ అండ్ టీ సంస్థకు 30 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ ఇచ్చిందని, నిబంధనలకు లోబడే నిర్వహణ విషయం లో ఎల్ అండ్ టీ వ్యవహరించాలి.కానీ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఛార్జీలను వసూళ్ళు చేస్తున్నదని వారు ఆరోపించారు. ఛార్జీలు వసూళ్లు చేయాలంటే పార్కింగ్ స్థలంలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని, షెడ్డు, సీసీ కెమెరాలు, టాయిలెట్స్, సెక్యూరిటి తదితర సౌకర్యాలు కల్పించకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య ప్రసాద్, శేఖర్, గిరి బాబు,కళ్యాణ్,సురేష్, మురళి (ఏ.ఐ.వై.ఎఫ్), కొల్లూరు భీమేష్, బంగారి శ్రీనివాస్, జీ. మహేష్, శంకర్, బి. సాయి, రాజు (పి.వై.ఎల్) నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎల్ అండ్ టీ సంస్థ ఎండీ కు వినతిపత్రం ఇవ్వాలని యువజన సంఘాల బృందం వెళ్లగా అధికార యంత్రాంగం నిరకరించగా వినతిపత్రం ను గేట్ కు ఇవ్వడం జరిగింది.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయమైన బతుకమ్మ పండుగను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం రెవెన్యూ, వైద్య శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ హాజరైయ్యారు. కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి డిఆర్ఓ బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సహాలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.






# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలందరూ ఆనందంగా ఆడిపాడారు. ఈ మేరకు బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం తార్నాక మున్సిఫల్ డివిజన్ లాలాపేటలోని పలు అంగన్వాడి స్కూల్స్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కృపావతి, సంధ్యారాణి, సుజాత, రోజారాణి, స్థానిక మహిళా నాయకురాలు తిరుమల రేణుక, ఆంగన్వాడి సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.తార్నాకలోని న్యూ చైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థినీలు అందరూ సాంప్రదాయమైన వస్త్రాల్లో కళాశాలకు హాజరైనారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపక చైర్మెన్ ఉదయ్ భాస్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, పండుగలను పరిరక్షించి భావితరాలకు అందించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రదీప్ తోట, అనీల్ కుమార్, మౌనిక, శ్యామ్ తదితరులున్నారు.



# హబ్సిగూడలో రోమన్ హైలాండ్ బట్టల షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

**తెలంగాణ వీణ/తార్నాక:**

హబ్సిగూడలోని స్ట్రీట్ నెంబర్ 8 లో నూతనంగా ఏర్పాటు చేసిన రోమన్ హైలాండ్ బట్టల షోరూంను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లో రోమన్ ఐలాండ్ బ్రాండెడ్ షోరూమ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.





# డివిజన్ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతాం

## కార్పొరేటర్.. నార్నే శ్రీనివాసరావు






**తెలంగాణవీణ – కూకట్ పల్లి....**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో, నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, సివరేజ్ బోర్డు అధికారులతో, కాలనీ వాసులతో కలిసి క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి, పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, హైదర్ నగర్ డివిజన్ సంతులిత, సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, అసంపూర్తి గా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకోని కాలనీ లలో స్వయంగా ఇంటింటికి తిరుగుతూ, ప్రజల నుండి సమస్యలను తెలుసుకొని, సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల ను కూడా పరిగణలోకి తీసుకొని త్వరితగతిన సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేశారు.అదేవిధంగా కాలనీల అభివృద్ధి కి కృషి చేస్తానని కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు, ఎలక్ట్రికల్, శానిటేషన్, ట్రాఫిక్ సంభందిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి కానీ కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి కానీ, తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, మేనేజర్ ప్రశాంతి కాలనీ వాసులు పాల్, వివేక్, సుబ్బయ్య, సైదేశ్వర్ రావు, ప్రసాద్, గుప్త, విఠల్, మహేందర్, వెంకటేష్, జగన్నాథ్, శ్రీనివాస్, నగేష్, భాస్కర్ రావు, తేజోరాం, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడటం హిందూ బంధువుల బాధ్యత- ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**తెలంగాణవీణ – కూకట్ పల్లి....**



హిందూ సంస్కృతిని, సనాతన ధర్మాన్ని పాటించడం , కాపాడుట హిందూ బంధువు లందరి బాధ్యత అని అన్నారు ముమ్మారెడ్డి ప్రేమకుమార్,కూకట్ పల్లినియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్, వివేకానంద నగర్ లోని , ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ మరియు బోర్డు కొరకు ఇచ్చిన పిలుపుమేరకు, గురువారం అర్ధరాత్రి వరకు జరిగిన భజన కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకుడు , దేవాలయ కమిటీ సభ్యుడు , బండారు ప్రసన్నాంజనేయులు మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు,ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, సనాతన ధర్మం మరియు హిందూ సంస్కృతిని కాపాడుకోవడం, భారతదేశంలో నివసిస్తున్న ప్రతి హిందూ బంధువులదని , ప్రతి ఒక్కరూ తమ మత ధర్మాన్ని పాటిస్తూ ఇతర మతస్తులను గౌరవించాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కొరకై అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు , అనంతరము కమిటీ సభ్యులందరూ ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్ , పవన్ , పులగం సుబ్బు , వెంకట సాయి , సూర్య, దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.




# చిల్కానగర్ డివిజన్ లో 59 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులు కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్...**

చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్, ఎక్స్టెన్షన్ బ్యాంక్ కాలనీ మధ్యలో నూతన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని ఇందిరానగర్, ఎక్స్టెన్షన్ బ్యాంక్ కాలనీ మధ్యలో ఉన్న పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు బాగా దెబ్బతిన్నదని నూతన రోడ్డు వేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు కోరిన వెంటనే నూతన శిష్యుడు వేయడం జరిగిందని, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ లో పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఇందిరానగర్, బ్యాంక్ కాలనీ రెండు కాలనీల అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్నో ఏళ్ల నుంచి పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు సరిగ్గా లేదని చెప్పిన వెంటనే నూతన సీసీ రోడ్డును ఏర్పాటు చేసినందుకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఇ. రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి , ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్ద శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫోటో బాలు, కొల్లూరి శ్యామ్ , బంటి గౌడ్ , చిన్న, , బ్యాంకు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మనోజ్, శ్రీనివాస్ ముదిరాజ్, రమేష్ పాల్గొన్నారు పాల్గొన్నారు.





# ధార్మికత్వంతోనే లోక కళ్యాణం సిద్ధిస్తుంది.. ఘణాపాటి కౌండిన్య ధర్

**తెలంగాణవీణ, కాప్రా**

ధార్మిక చింతన ద్వారా లోక కళ్యాణం సిద్ధిస్తున్నది అహింస పెంపొందుతుందని వేద గణాపాటి కౌండిన్యధర్, వేద బ్రాహ్మణులు ఆలయ ప్రధాన అర్చకులు నందివాడ సాయి కృష్ణ శర్మ, నందివాడ వెంకట సాయి కిరణ్ శర్మలు పేర్కొన్నారు. శరత్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కాప్రా సర్కిల్ జై జవాన్ కాలనీ శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి దశ రూప అవతారాలలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఉదయం అమ్మవారికి అభిషేకములు అర్చనలు అలంకారాలు అనంతరం సాయంత్రం దశవిధ అద్భుత హారతులు చివరగా చతుర్వేద స్వస్తి లో పాల్గొని భక్తులకు ఆశీర్వాదములు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి మార్గం ద్వారా మానవ జీవితంలో మంచి అలవాట్లు సహనము ఇతరుల పట్ల గౌరవము జాలి దయ పెంపొందు తాయన్నారు. తద్వారా సమాజం లో హింస మార్గాలు దూరం అవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు వడ్లోజు జ్యోతిర్మయ చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి పత్రి శ్రీనాథ్, కోశాధికారి రామలింగేశ్వర చౌదరి, ఉపాధ్యక్షులు శ్రీహరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి , కమిటీ సభ్యులు జక్కుల శంకర్, లోకేష్ రెడ్డి, మల్లికార్జున్, ఉదయ్ కుమార్,పుష్పవతి, సుజాత, గాజుల లత, రమాదేవి జయప్రద తదితరులు పాల్గొన్నారుం



# పాతగుట్టలో కిరాణా షాపుల్లో జోరుగా అక్రమ మద్యం అమ్మకాలు..

## ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరిగుట్ట పట్టణ పరిధి లో కిరణ దుకాణంలో అక్రమంగా మద్యం అమ్మకాలు ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసిన పోలీసులు.. పాతగుట్ట ప్రాంతంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ ఎస్ఐ రమేష్ కుమార్,పోలీస్ సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వ హించారు. పాతగుట్ట రాంచరణ్ కూల్ డ్రింక్స్ దుకాణంలో పెద్ద మొత్తంలో 13.485 లీటర్ల మద్యం, అలాగే రాజేష్ కిరణంలో 5.16 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న చిందం వరప్రసాద్,బైరాగని పాండు ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సీఐ రమేష్ కుమార్.

# రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ గోడ పత్రిక ఆవిష్కరణ

**తెలంగాణవీణ, కాప్రా**


ఈ నెల 27,28 న పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వర్క్ షాప్ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని వారు అన్నారు. పాలకులు ఎంతసేపటికీ ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థలపైనే ఆధారపడటం ద్వారా దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదని వారు అన్నారు. ఈ చర్యల మూలంగా దేశంలో గత 10సంవత్సరాలుగా వందలాది ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని, దేశంలో రోజురోజుకూ నిరుద్యోగ సైన్యం పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే అక్టోబర్ 27,28 తేదీలలో పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని లో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు, పాలకుల విధానాలు తదితర అంశాలపై బోధనలు, చర్చలు, నిర్ణయాలు ఉంటాయని, ఈ వర్క్ షాప్ కు రాష్ట్రం నలుమూలల నుండి యువజన నాయకత్వం పాల్గొంటారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, కునుకుంట్ల శంకర్, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, యుగంధర్ లు పాల్గొన్నారు.



# శ్రీ పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ మీర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని భక్షిగూడ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండారి నీలంరెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పోచమ్మ అమ్మవారిని పునఃప్రతిష్ట కార్యక్రమం మంత్రోచ్చారణల మధ్య సాగింది. విగ్రహ శిఖర స్థాపనలు, అర్చన, నివేదన, నీరాజన, మంత్ర పుష్పములు జరిగాయి. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షించేందుకు భక్తులు ఉదయం నుంచి ఆలయం వద్దకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, జంపాల్ రెడ్డి, హరినాద్ రెడ్డి, భూపాల్ గౌడ్, నవీన్ గౌడ్, సంతోష్, అమరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కె.వెంకట రామ్ రెడ్డి, బి. సత్తిరెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ యువకులు పాల్గొన్నారు



# ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్స్ మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

కంపెనీలోని మహిళలంతా చేరి బతుకమ్మను రంగు రంగు పూవులతో పేర్చుకొని చప్పట్ల తో కోలాటం పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు



# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే డీఎస్సీ నియామక పత్రాలు అందించాలి..

## మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, రాష్ట్ర అధ్యక్షులు బుషిపాక గణేష్ మాదిగ.

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే డీఎస్సీ నియామక పత్రాలు అందించాలి.. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును వాటి మార్గదర్శకాలను తక్షణమే అమలు చేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీఎస్సీ నియామకలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ...మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, రాష్ట్ర అధ్యక్షులు బుషిపాక గణేష్ మాదిగ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల మాజి డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఆగస్టు 1న అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు తక్షణమే చేపడతామని భారత దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా వర్గీకరణ చేస్తామని అవసరమైతే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులకు అందే విధంగా ప్రస్తుత ఉద్యోగ నోటిఫికేషన్ల లోనే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొస్తానని మాట్లాడడం జరిగిందన్నారు 2 నెలలు కావస్తున్నా కమిటీల పేరుతోటి కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే డీఎస్సీ నియామక ప్రక్రియ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు లోకల్ బడి ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు అవసరమైతే హైకోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.బుషిపాక గణేష్ మాదిగ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి మొదటినుండి మాదిగల మద్దతుతోనే ఈ స్థాయికి వచ్చారని ఈ విషయాన్ని స్వయంగా రేవంత్ రెడ్డి పలు సందర్భంగా మాట్లాడిన సందర్భాన్ని గుర్తు చేశారు మొదటి నుండి మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని అక్టోబర్ 9న చేపట్టే డీఎస్సీ నియామకాల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని లేనిపక్షంలో అడ్డుకుంటామని హెచ్చరించారు..ఈ యొక్క కార్యక్రమంలో సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళ అజయ్ మరియు టి ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు గుమ్మడిపల్లి తిరుమలేష్ మాదిగ, కూరపాటి ఆంజనేయులు మాదిగ. సందీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు





# ఓయూలో ఘనంగా కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ/ఓయూ:**


దివంగత నేత కాక వెంకటస్వామి జయంతి కార్యక్రమాన్ని ఆల్ మాలా స్టూడెంట్ అసోసియేషన్(అంసా )ఓయూ అధ్యక్షులు నామ సైదులు ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో 95వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఓయూ అంసా అధ్యక్షుడు నామ సైదులు మాట్లాడుతూ దళిత,బడుగు బలహీన వర్గాలు,కోసం , నిరంతరం పాటుపడి వ్యక్తి స్వరాష్ట్ర తెలంగాణ కోసం తన జీవితాంతం పోరాడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాక ) అన్నారు. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితం త్యాగం చేసిన గొప్ప నేత పేరును పెద్దపెల్లి జిల్లాకు కాకా వెంకటస్వామి పేరు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల లింగం గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ, టి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్ , టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ నాయక్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరబోయినలింగం యాదవ్,విద్యార్థి నాయకులు కరుణాకర్ రమేష్, నవీన్, సాయి తదితర విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.




# గొడుగుల ఊరేగింపులో కానుకలు ఇవ్వరాదు: టిటిడి

**తిరుమల,అక్టోబర్5( తెలంగాణ వీణ):**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవనాడు అలంకరించేందుకు చెన్నై నుంచి తిరుమలకు చేరుకునే గొడుగుల ఊరేగింపులో భక్తులు ఎలాంటి కానుకలు అందించరాదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.భక్తులు అందించే కానుకలు టీటీడీకి చేరవని, కానుకలతో టీటీడీకి ఎలాంటి సంబంధమూ లేదని తెలియజేస్తోంది.తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకొచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గొడుగులు అక్టోబరు 7న తిరుమలకు చేరుకుంటాయి.





# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హైదరాబాద్,అక్టోబర్5( తెలంగాణ వీణ):**

డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను శనివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాల లో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# సిఎం సహాయనిధికి చెక్కు అందచేత

**హైదరాబాద,అక్టోబర్5( తెలంగాణ వీణ):**

ముఖ్యమంత్రి సహాయనిధికి ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కంపెనీ ప్రతినిధులు అల్లూరి శ్రీనివాస్, పరుచూరి మురళీ కృష్ణ, కేఎస్ రామారావు, ఎం.చంద్రారెడ్డి చెక్‌ను అందజేసారు.






తెలంగాణ వీణ
06 ఆదివారం అక్టోబర్ 2024

# క్రీడలు






# స్టాక్ మార్కెట్‌లో ధోనీ భారీ ఇన్వెస్ట్‌మెంట్..

క్రికెటర్ ఎంఎస్ ధోని డ్రోన్ స్టార్టప్ కంపెనీ గరుడ ఏరోస్పేస్‌లో పెట్టుబడిని పెంచాడు. ఐపిఓ-బౌండ్ స్టార్టప్‌లో బ్రాండ్ అంబాసిడర్‌గా తిరిగి చేరాడు. దీంతో ప్రస్తుతం డ్రోన్ స్టార్టప్‌లో రూ. 3 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు వినిపిస్తున్నాయి. 2030 నాటికి భారత్‌ను డ్రోన్ హబ్‌గా మార్చాలన్న గరుడ విజన్‌పై తనకు నమ్మకం ఉందని ధోనీ చెప్పాడు. ఈ కొత్త పెట్టుబడితో స్టార్టప్‌లో ధోనీకి దాదాపు 1.1 శాతం వాటా ఉంది.ల గరుడతో తన అనుబంధం గురించి భారత మాజీ కెప్టెన్ శుక్రవారం మాట్లాడుతూ, "గరుడ తన రెక్కలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. నేను వ్యవసాయం, రక్షణ, పరిశ్రమ 4.0, డ్రోన్ రంగాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడానికి సంతోషిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు. కాగా, 2022లో, ప్రధాని నరేంద్ర మోదీ 100 ప్రదేశాల్లో 100 డ్రోన్‌లను ఫ్లాగ్ చేయడంతో స్టార్టప్‌తో ధోనీ తన అనుబంధాన్ని ప్రారంభించాడు. అప్పటి నుంచి గరుడ ఏరోస్పేస్ తన ఆదాయాన్ని పెంచుకుంది. మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ ట్రాక్సన్ ప్రకారం, స్టార్టప్ ఎనిమిది రౌండ్లలో మొత్తం %వి%33.4 మిలియన్ల ఈక్విటీ నిధులను సేకరించింది. ఆగస్టు 24, 2024 నాటికి %వి%255 మిలియన్ల విలువను కలిగి ఉంది. గరుడ ఏరోస్పేస్ వ్యవస్థాపక సీఈఓ అగ్నీశ్వర్ జయప్రకాష్ మాట్లాడుతూ, "గరుడ ఏరోస్పేస్‌లో మహి భాయ్ మా అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అతని ప్రోత్సాహం, తిరుగులేని మద్దతు ఎల్లప్పుడూ మా సామర్థ్యాన్ని అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి మా అందరినీ ప్రోత్సహిస్తుంది" అని అన్నారు. గరుడ ఏరోస్పేస్ గతంలో థేల్స్ (ఫ్రాన్స్), అగ్రోవింగ్ (ఇజ్రాయెల్), స్పిరిట్ ఏరోనాటిక్స్ (గ్రీస్) వంటి సంస్థలతో అంతర్జాతీయ భాగస్వామ్యాలతో సంతకం చేసింది. ఈ సహకారాలు సాంకేతికత బదిలీ, స్థానిక తయారీపై దృష్టి సారించాయని, తద్వారా ఖర్చులు తగ్గుతాయని, ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని స్టార్టప్ ఒక ప్రకటనలో తెలిపింది. డిఫెన్స్ డ్రోన్ రంగంలోకి మారడం ద్వారా డిఫెన్స్ టెక్నాలజీలో విస్తరించాలని గరుడ లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ డిఫెన్స్ అప్లికేషన్స్ కోసం డ్రోన్‌లను అభివృద్ధి చేయడంలో పని చేస్తోంది. రాబోయే రెండేళ్లలో రక్షణ రంగంలో మార్కెట్ లీడర్‌గా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది.



## ఇరానీ కప్ ట్రోఫీని గెలుచుకున్న ముంబై

అజింక్యా రహానే సారథ్యంలోని ముంబై ఆదివారం ఇరానీ కప్ 2024 ట్రోఫీని గెలుచుకుంది. ముంబై వర్సెస్ రెస్ట్ ఆఫ్ ఇండియా మ్యాచ్ డ్రా అయింది. లక్నోలోని ఇకాన్ స్టేడియం వేదికగా జరిగిన ఇరానీ కప్‌లో ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులు చేసింది. అనంతరం రెస్ట్ ఆఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఐదో రోజు ముంబై స్కోరు రెండవ ఇన్నింగ్స్‌లో 329/8 ఉంది. దీంతో.. ఈ మ్యాచ్ డ్రాగా ప్రకటించారు. కాగా.. ముంబై 27 ఏళ్ల తర్వాత ఇరానీ కప్ ట్రోఫీ గెలుచుకుంది. అంతకుముందు 1997-98లో ముంబై టైటిల్ గెలుచుకుంది. అయితే మ్యాచ్ డ్రా అయినప్పటికి ముంబై ఎందుకు ఛాంపియన్‌గా నిలిచిందనేది క్రికెట్ అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న.. ఇరానీ కప్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడతారు. మ్యాచ్ డ్రా అయితే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విజేతను నిర్ణయిస్తారనేది ఇరానీ కప్‌లో నిబంధన. ఈ క్రమంలో మొదటి ఇన్నింగ్స్ తర్వాత ఆధిక్యం ఉన్న జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. తద్వారా రెస్ట్ ఆఫ్ ఇండియాపై తొలి ఇన్నింగ్స్‌లో 121 పరుగుల ఆధిక్యంతో ముంబై ఇరానీ కప్ ట్రోఫీని చేజిక్కించుకోవడంలో విజయవంతమైంది. ఐదో రోజు ముంబై తరఫున తనుష్ కోటియన్, మోహిత్ అవస్థి అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వీరిద్దరు తొమ్మిదో వికెట్‌కు 158 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కోటియన్ 150 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో అజేయంగా 114 పరుగులు చేశాడు. అవస్తి 93 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 51 పరుగులు చేశాడు.ముంబై బ్యాట్స్‌మెన్ సర్ఫరాజ్ ఖాన్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. 286 బంతులు ఎదుర్కొన్న సర్ఫరాజ్ అజేయంగా 222 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 25 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 17 పరుగులు మాత్రమే చేశాడు. రెస్ట్ ఆఫ్ ఇండియా తరఫున శరాన్ష్ జైన్ మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు, తొలి ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ తీశాడు. రెస్ట్ ఆఫ్ ఇండియా తరఫున అభిమన్యు ఈశ్వర్ 191 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ధృవ్ జురెల్ (93) మినహా అవతలి ఎండ్ నుండి అతనికి మద్దతు లభించలేదు.



## ముంబై ఇండియన్స్ రిటెన్షన్ లిస్ట్ లో

# రోహిత్ శర్మకు నో ఛాన్స్

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. మొత్తం ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఇందులో ఒక ఆర్‌టీఎమ్ కార్డు కూడా ఉంది. ప్రతీ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. టీమ్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు చెల్లించాలి. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. దాంతో ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ లిస్ట్‌పై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ముంబై ఇండియన్స్ తమ రిటెన్షన్ జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్ అయిన ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టిన రోహిత్ శర్మ.. ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తనను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పగించడంపై రోహిత్ అసంతృప్తిగా ఉన్నట్లు గతేడాదిగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు హార్దిక్ పాండ్యాను కూడా రిలీజ్ చేసేందుకు ముంబై సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ ఇద్దరి ఆటగాళ్ల విషయంలో ముంబై ఇండియన్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ రోహిత్ శర్మ తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసే జట్టులోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లను పరిశీలిస్తే.. జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా టాప్‌లో ఉన్నారు. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాను అన్‌క్యాప్‌డ్ రూల్‌గా రూ. 4 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మలను ఆర్‌టీఎమ్ కార్డ్ కింద తిరిగి కొనుగోలు చేయవచ్చు. ఆటగాళ్లను రిటెన్షన్ ధరలను బీసీసీఐ ఖరారు చేసినా.. అవి గరిష్టం.. తప్పనిసరిగా అంతే ధరకు తీసుకోవాలా? అనేదానిపై క్లారిటీ లేదు. ముంబై ఇండియన్స్ వర్గాల ప్రకారం హార్దిక్ పాండ్యాను రూ. 15 కోట్లకు, జస్‌ప్రీత్ బుమ్రాను రూ. 12 కోట్లకు, సూర్యకుమార్ యాదవ్‌ను రూ. 8 కోట్లకు రిటైన్ చేసుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# రన్ అవుట్‌పై గందరగోళం..




మహిళల టీ20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైన సంగతి తెలిసిందే. మరుసటి రోజు పెద్ద దుమారం చెలరేగింది. ఇందులో టీమిండియా బలిపశువుగా మారింది. యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ ప్రపంచకప్‌లో నాలుగో మ్యాచ్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు తమ తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా మొదట బౌలింగ్ చేసింది. ప్రపంచకప్ వంటి ఈవెంట్లలో ఇంతకుముందు ఇలాంటివి చాలా అరుదుగా కనిపిస్తుంది. అయితే, భారత జట్టు బౌలింగ్ సమయంలో ఈ వివాదం చెలరేగడం గమనార్హం. అంపైర్ తప్పిదం వల్ల టీమిండియా చేతికి చిక్కిన వికెట్‌ను చేజార్చుకుంది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చాలాసేపు వాదిస్తూనే ఉంది. అయితే, భారత కోచ్ కూడా డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు వచ్చి ఫోర్త్ అంపైర్‌ను ప్రశ్నించాడు. అక్టోబర్ 4 శుక్రవారం దుబాయ్‌లో జరిగిన ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ వివాదమంతా చోటుచేసుకుంది. న్యూజిలాండ్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. భారత స్పిన్నర్ దీప్తి శర్మ తన ఇన్నింగ్స్ 14వ ఓవర్లో బౌలింగ్ చేస్తోంది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ ఎమిలీ కర్ తన ఓవర్ చివరి బంతిని లాంగ్ ఆఫ్ వైపు ఆడింది. త్వరగా ఒక పరుగు పూర్తి చేసింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అక్కడ ఫీల్డింగ్ చేస్తున్నప్పటికీ ఆమె వెంటనే బంతిని అందించలేకపోయింది. ఇది చూసిన న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్స్ ఇద్దరూ రెండో పరుగు కోసం పరుగెత్తారు. అయితే, హర్మన్‌ప్రీత్ బౌలింగ్‌లో నేరుగా వికెట్ కీపర్‌కు బంతిని అందించింది. దీంతో కీపర్ అమేలీని రనౌట్ చేసింది. ఇక్కడే మొత్తం వివాదం చోటు చేసుకుంది. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు తిరిగి వస్తున్న సమయంలో, ఫోర్త్ అంపైర్ ఆమెను బౌండరీ దగ్గర ఆపి వెనక్కి వెళ్లమని సూచించాడు. ఇది చూసి షాక్ తిన్న భారత ఆటగాళ్లు అంపైర్‌ను ప్రశ్నించారు. వాస్తవానికి విషయం ఏమిటంటే, ఇద్దరు ఆటగాళ్లు ఒక పరుగు తీసుకున్న సమయంలో అంపైర్ క్యాప్‌ను బౌలర్ దీప్తి శర్మకు తిరిగి ఇచ్చింది. దాంతో ఓవర్ ముగిసినట్లుగా ప్రకటించారు. దీని ఆధారంగా అంపైర్ రన్ అవుట్‌ను డెడ్ బాల్‌గా ప్రకటించి తిరస్కరించాడు. ఆ తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అంపైర్లను ప్రశ్నించడం ప్రారంభించింది.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండే విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024



## పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో అంతర్గత కలహాలు ఎక్కువ

### భారత జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ జట్టు కష్టకాలంలో ఉంది. ఆసియా కప్ 2023 నుంచి జట్టు ఒక్కో విజయం కోసం తెగ పోరాడుతుంది. 2023 ప్రపంచ కప్‌లో జట్టు సెమీ-ఫైనల్‌కు చేరుకోకపోవడం, ఇక 2024 %ు%20 ప్రపంచ కప్‌లో మొదటి రౌండ్ నుండి నిష్క్రమన., ఇప్పుడు బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లో ఓటమి, కెప్టెన్సీని తరచూ మార్చడం వంటి కారణాలతో జట్టులో అస్థిరత వాతావరణం నెలకొంది. ఈ విషయంపై తాజాగా భారత క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆందోళన వ్యక్తం చేశాడు.2023 వన్డే ప్రపంచకప్ తర్వాత బాబర్ ఆజం జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్‌కు ముందు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇప్పుడు మరోసారి కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ పరాజయాలు పాకిస్థాన్ అభిమానులను నిరాశపరిచాయి. అలాగే పాకిస్థాన్ డ్రెస్సింగ్ రూమ్‌లో అంతర్గత కలహాలు కూడా ఉన్నాయి. కెప్టెన్సీలో తరచూ మార్పులు చేయడం వల్ల జట్టులో గందరగోళం ఏర్పడిందని, ఆటగాళ్లు జట్టు విజయం కంటే తమ వ్యక్తిగత ఆటలపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని భారత జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు.ఈ విషయంపై అశ్విన్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ క్రికెట్ ప్రస్తుత పరిస్థితి, వారు ఎదుర్కొంటున్న దశను చూస్తుంటే నేను చాలా బాధగా ఉన్నానని తెలిపాడు. చాలా మంది అనుభవజ్ఞులైన క్రికెటర్లు పాకిస్థాన్ తరఫున ఆడారు. పాకిస్థాన్ చాలా మంచి జట్టు. క్రికెటర్ల కోణంలో చూస్తే.. క్రికెట్ ఆడేందుకు గర్వపడే దేశం. తరచుగా సారథులను మార్చడం వల్ల అక్కడ అయోమయం నెలకొందన్నాడు. ఇప్పటి నుంచైనా ప్లేయర్లు వ్యక్తిగత ప్రదర్శన పై దృష్టి సారించాలని అశ్విన్ అన్నాడు. ఇంకా చెప్పాలంటే పాకిస్థాన్ దేశ క్రికెట్ ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నాడు. ఇక టీం పరిస్థితి చూస్తుంటే జాలివేస్తోందని., ఒకవేళ అక్కడ నైపుణ్య ఆటగాళ్లకు ఏదైనా కొదవ ఉందా అంటే అలాంటిది ఏం లేదని., చాలా మంచి ప్లేయర్లు అందుబాటులో ఉన్నారని తెలిపాడు. కాకపోతే.. వారి క్రికెట్ బోర్డులో చోటు చేసుకుంటున్న ఘటనల నేపథ్యంలో ఆ జట్టు పతనావస్థకు చేరుకుందని., ముఖ్యంగా కుర్చీలాటతో మరింత దిగజారుతోందని అంటూ.. ఆ జట్టు దాదాపు 1000 రోజులుగా మ్యాచ్ గెలవలేదంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అశ్విన్ మాట్లాడాడు.



మతాంతర వివాహంపై ఎన్నో

# విమర్శలు ఎదుర్కొన్నా


## నటి ప్రియమణి మనోగతం

దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రియమణి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. ముస్తాఫారాజ్‌తో వివాహం తర్వాత తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ముస్తాఫా రాజ్ నాకు ఎంతో కాలం నుంచి తెలుసు. మా అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నాం. 2016లో నిశ్చితార్థమైన నాటినుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నా. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని తప్పుబడుతూ పలువురు నన్ను ట్రోల్ చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు కూడా. కొన్ని సందర్భాల్లో నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. అయినప్పటికీ వారి మాటలు నన్నెంతో బాధించాయి. కులమతాలకతీతంగా పెళ్లి చేసుకున్న స్టార్లు ఎంతోమంది పరిశ్రమలో ఉన్నారు. కానీ, ఈ విషయంలో నన్నే ఎక్కువగా విమర్శించారు. ప్రేమ రెండు మనసులకు సంబంధించిన విషయం. ఆర్థికస్థిరత్వం, ప్రాంతం, భాష.. ఇలాంటి వ్యత్యాసాలు ప్రేమకు ఉండవని ప్రియమణి చెప్పారు. 'జవాన్'తో గతేడాది ప్రేక్షకులను అలరించారు ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మూడు ప్రాజెక్ట్‌లు విడులయ్యాయి. 'మైదాన్', 'ఆర్టికల్ 370' మిశ్రమ స్పందనలకు పరిమితమయ్యాయి. 'భామాకలాపం 2'తో పాజిటివ్ టాక్ అందుకున్నారు. 2022లో విడుదలైన 'భామాకలాపం'కు కొనసాగింపుగా ఇది వచ్చింది. ప్రస్తుతం ఆమె కన్నడ, మలయాళంలో సినిమాలు చేస్తున్నారు.

రజనీ ఆరోగ్యమే

# మాకు ముఖ్యం

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్



సూపర్ స్టార్ రజనీకాంత్ ఆరోగ్యం కంటే తమకు సినిమా ఎక్కువేమీ కాదని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. రజనీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. చికిత్స అనంతరం కోలుకున్న ఆయన గురువారం రాత్రి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ ఆరోగ్యం విషయంలో 'కూలీ' చిత్ర బృందాన్ని తప్పుబడుతూ పలు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిని ఉద్దేశించి చిత్ర దర్శకుడు లోకేశ్ కనగరాజ్ స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని.. అలాంటి ప్రచారాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. విషయంలో దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. సూపర్ స్టార్ రజనీకాంత్‌గారి అనారోగ్యం విషయంలో 'కూలీ' టీమ్‌పై వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు. దాదాపు నెల రోజుల క్రితం వైజాగ్ షెడ్యూల్‌లో తన ఆరోగ్యం గురించి రజనీకాంత్ మాతో చెప్పారు. తానొక సర్జరీ చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలోనే మేము సెప్టెంబర్ 28 నాటికి ఆయనకు సంబంధించిన ముఖ్యమైన షూటింగ్ పోర్షన్ మొత్తం పూర్తి చేశాం. 30వ తేదీన ఆయన ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. నేను ఆయనతో మాట్లాడాను. ఆయన ఆరోగ్యం కంటే మాకు షూటింగ్ ముఖ్యం కాదు. కాబట్టి ఏదైనా విషయంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే ఇలాంటి వార్తలు రాయాలని కోరుతున్నానంటూ లోకేశ్ కనగరాజ్ చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత రజనీకాంత్ తిరిగి 'కూలీ' సెట్లోకి అడుగుపెడతారని లోకేశ్ తెలిపారు.

దక్షిణాదిలో హీరోయిన్‌లంటే

# చిన్నచూపే

## కథానాయిక మాళవికా మోహనన్



దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుద్ధా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.













Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written